# త్వరలోనే కాకతీయ జూకు తెల్ల పులులు, సింహాలు



హైదరాబాద్ పెన్ పవర్: వరంగల్‌లోని కాకతీయ జూ పార్క్‌కు త్వరలోనే తెల్ల పులులు, సింహాలను తీసుకొస్తామని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జూ పార్క్‌లో మౌలిక సదుపాయాల కోసం కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శనివారం (జనవరి 11)

- మిగతా 2లో...

10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

ఆదివారం 12 జనవరి 2025 పేజీలు 8



# ప్రభుత్వ పథకాలను... సద్వినియోగం చేసుకోండి

- ఘట్కేసర్ మున్సిపాలిటీలో రూ. 2.2 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుపరుస్తున్న 6 గ్యారంటీలు దేశంలో ఎక్కడ లేవు..
- జనవరి 26 నుండి రైతు భరోసా అందిస్తున్నట్లు వెల్లడించారు..


## తెలంగాణ ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 11:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో రూ. 2.2 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ వజ్రేష్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి తదితరులకుతో కలిసి మహేందర్ రెడ్డి మున్సిపాలిటీలో పాదయాత్ర చేశారు..అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతుందని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుపరుస్తున్న 6 గ్యారంటీలు దేశంలో ఎక్కడ లేవని చెప్పారు.. జనవరి 26 నుండి రైతు భరోసా అందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలోనూ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు.. ప్రభుత్వం ఎన్ని నిధులైన విడుదల చేస్తుందని మహేందర్ రెడ్డి అన్నారు.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలని అన్నారు. ఘట్కేసర్‌లో త్వరలో మరిన్ని నిధులతో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు మహేందర్ రెడ్డి వెల్లడించారు



ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకి మహేందర్ రెడ్డి శంకుస్థాపన..

# భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి



- ధ్వంసమైన ఫర్నీచర్, అద్దాలు
- రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని యూత్ కాంగ్రెస్ ఆగ్రహం
- ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న కాంగ్రెస్

-2లో



# ఎటు చూసినా జనం.. పండగ పయనం

- కిటకిటలాడిన బస్టాండ్లు.. రైల్వే స్టేషన్లు
- పోటెత్తిన గోదారిలా.. వాహనాల ప్రవాహం
- విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్
- శనివారం సాయంత్రానికే 70 వేల వాహనాలు వెళ్లినట్లు అంచనా

-2లో



# ఎటు చూసినా జనం.. పండగ పయనం

**హైదరాబాద్ పెన్ పవర్:** రైళ్లు, బస్సులు, కార్లు పట్టనంతగా.. రహదారులు సరిపోనంతగా సంక్రాంతి ప్రయాణం కిక్కిరిసిపోయింది. పుట్టిన పల్లెతో అనుబంధాన్ని పదిలం చేసుకుంటూ.. కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకొనేందుకు ప్రయాణ కష్టాలను పంటిబిగువున భరిస్తూ పిల్లలు, పెద్దలతో కలిసి లక్షల కుటుంబాలు సొంత ఊళ్లకు పయనమయ్యాయి. రెండో శనివారం, ఆదివారం, ఆ తర్వాత పండుగ.. ఇలా వరుస సెలవులు రావడంతో నగరవాసులు శనివారం భారీగా స్వగ్రామాలకు తరలివెళ్లారు. దీంతో రోజంతా హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి, ఉప్పల్– వరంగల్ జాతీయ రహదారిపై ఎటుచూసినా వాహనాలే కనిపించాయి. విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగురోడ్డు, అబ్దుల్లాపూర్‌మెట్, ఇనాంగూడ, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రద్దీకితోడు జాతీయ రహదారి విస్తరణ పనులతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. నగరం నుంచి శనివారం సాయంత్రం వరకూ దాదాపు 70 వేలకుపైగా వాహనాలు తరలివెళ్లినట్లు పోలీసులు అంచనా వేశారు.

**కిటకిటలాడిన రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు..**

ప్రయాణికులతో రాజధానిలోని రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు శనివారం కిటకిటలాడాయి. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లితో పాటు కొత్తగా ఏర్పాటైన చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో రద్దీ అనూహ్యంగా పెరిగింది. తెల్లవారుజాము నుంచే ప్రయాణికులతో ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్లు సహా.. ఉప్పల్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లోని పాయింట్లలో బస్సుల కోసం ప్రయాణికులు పడిగాపులు కాశారు. సాయంత్రానికి ఇది మరింత పెరిగింది. బస్సులన్నీ నిండి రావడం.. కనీసం నిలబడి వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇదే అదనుగా ప్రైవేటు ట్యాక్సీలు భారీగా వసూలు చేశాయి. దీంతో రూ.వేలు ఖర్చు చేయాల్సి వచ్చినట్లు పలువురు వాపోయారు.

విజయవాడ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద సాధారణ రోజుల్లో ఇరువైపులా కలిపి 35–36 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. శుక్రవారం 59 వేల వాహనాలు వెళ్లాయి. శనివారం సాయంత్రానికే 70 వేల వాహనాల రాకపోకలు సాగించాయి. వీటిలో 70శాతం వరకు కార్లు ఉన్నట్లు టోల్‌ప్లాజా అధికారులు వెల్లడించారు. గత సంక్రాంతికి నమోదైన 77 వేల వాహనాల రికార్డు బ్రేక్ కానుందని అంచనావేస్తున్నారు. పంతంగి వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లుండగా.. విజయవాడ మార్గంలోనే 12 టోల్ బూత్‌లను తెరిచారు. హైదరాబాద్ మార్గంలో 4 టోల్ బూత్‌లు తెరవటం వల్ల అటువైపూ రద్దీ ఉంది. ఆదివారం కూడా రద్దీ కొనసాగే అవకాశముంది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎల్బీనగర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వరకు 600 మంది ట్రాఫిక్, సివిల్ పోలీసులు విధులు నిర్వర్తిస్తున్నారు.

**నగరం.. గరం గరం**

లక్షల మంది ప్రయాణాల ప్రభావం హైదరాబాద్‌లో స్పష్టంగా కనిపించింది. శనివారం హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్‌లతో జనం అల్లాడిపోయారు. ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, నాంపల్లి, లక్డీకాపూల్, మెహిదీపట్నం, కోఠి, ఉప్పల్, సికింద్రాబాద్, జేబీఎస్ సమీప ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. ఆర్టీసీ ప్రత్యేక సర్వీసుల కోసం సిటీ బస్సుల్ని వినియోగించడంతో.. ప్రధాన రూట్లలో బస్సులు తగ్గిపోయి ప్రయాణికులు పడిగాపులు కాశారు. మెట్రో స్టేషన్లు కిటకిటలాడాయి. ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్‌లో ప్లాట్‌ఫామ్‌ల మీద ఎటు చూసినా ప్రయాణికులే కనిపించారు.

**250కిపైగా ప్రైవేటు బస్సులపై కేసుల నమోదు: రవాణాశాఖ**

నిబంధనలు ఉల్లంఘించిన 250కి పైగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై రవాణాశాఖ కేసులు నమోదు చేసింది. సంయుక్త రవాణా కమిషనర్ (జేటీసీ–విజిలెన్స్, ఐటీ) మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు ఇతర అధికారులు బృందాలుగా ఏర్పడి హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం తెల్లవారుజాము వరకు 250కి పైగా కేసులు నమోదైనట్లు రవాణాశాఖ తెలిపింది. సరకు తీసుకెళ్లడం, పర్మిట్, ఇతర నిబంధనలను ఉల్లంఘించి తిరుగుతున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ కమిషనర్ సురేంద్రమోహన్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్: మంత్రి జూపల్లి

**కైట్ అండ్ స్వీట్ ఫెస్ట్‌లో వివిధ రాష్ట్రాల వారు పాల్గొంటారన్న మంత్రి**

**50 దేశాలకు చెందిన 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారన్న మంత్రి**

**మూడ్రోజుల పాటు కైట్ ఫెస్టివల్ ఉంటుందన్న జూపల్లి**



**హైదరాబాద్ పెన్ పవర్:**సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మూడు రోజుల పాటు కైట్ ఫెస్టివల్ జరగనుంది. ఈ మేరకు జనవరి 13 నుంచి 15 వరకు కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ పోస్టర్‌ను మంత్రి విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఈ ఫెస్టివల్‌లో పాల్గొంటారని, ఇండోనేషియా, శ్రీలంక, నేపాల్, స్కాట్‌లాండ్, మలేషియా, ఇటలీ, దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్ సహా మొత్తం 50 దేశాలకు చెందిన దాదాపు 150 మంది ఫ్లయర్స్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొంటారని తెలిపారు.కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ నిర్వహించే మూడ్రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఇందులో ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఫెస్టివెల్ ఉంటుందన్నారు.

మన సంస్కృతిలో భాగమే ఈ పండుగలన్నారు. గ్రామాల్లో కూడా సంస్కృతి, సంప్రదాయాలు పెంపొందించేలా పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రాచీన కట్టడాలను, దేవాలయాలను పరిరక్షించాల్సి ఉందన్నారు. తెలంగాణ టూరిజం అందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు.

# త్వరలోనే కాకతీయ జూకు తెల్ల పులులు, సింహాలు

- మొదటి పేజి తరువాయి

ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. నా చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం జూ పార్కులో 4 రకాల జంతువులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ జూ పార్క్ నుండి రెండు పులులను కాకతీయ జూకి తీసుకొచ్చామని తెలిపారు. హైదరాబాద్ జూ పార్క్ తర్వాత రాష్ట్రంలో అతిపెద్ద జూ పార్క్ మళ్ళీ మన వరంగల్ లోనే ఉందన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న జూ పార్కు మీడియం స్థానంలో ఉందని.. జూను మరింత విస్తరించాలని కేంద్రానికి నివేదికలు పంపించామని.. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకు సానుకూలంగా స్పందిస్తుందనే నమ్మకం ఉందన్నారు. జూ పార్క్ అభివృద్ధికి ఇంకా ఎంత ఖర్చైనా చేస్తామని.. అందుకోసం కమిషనర్ ను నివేదిక సమర్పించాలని ఆదేశించామని తెలిపారు. ఈ జూ పార్కులో కేవలం జంతువులే కాకుండా మంచి వృక్షాలు కూడా ఉన్నాయని, ఇందులో పనిచేస్తున్న అధికారులు వాటిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ భువనగిరి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ శ్రేణులు భువనగిరిలోని బీఆర్ఎస్ కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. ఈ ఘటనలో బీఆర్ఎస్ కార్యాలయంలోని ఫర్నీచర్, అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతరం బీఆర్ఎస్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

# రోజూ 2 ఖర్జూర పండ్లతో కలిగే 6 లాభాలు..




హైదరాబాద్ పెన్ పవర్: చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఎప్పుడైనా, ఎక్కడైనా.. ఏ వాతావరణంలోనైనా తినే పండ్లు ఏమైనా ఉన్నాయా అంటే వెంటనే డేట్స్ (ఖర్జూర) అని చెప్పవచ్చు. డేట్స్ లో ఉండే న్యూట్రిషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఫ్రెష్ ఫ్రూట్స్ తో పోల్చితే డేట్స్ లో ఎక్కువ కేలరీలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. ఫిగ్ (అత్తిపండు), ఎండుద్రాక్ష మొదలైన డ్రై ఫ్రూట్స్ తో పోల్చితే డేట్స్ లో ఉండే కేలరీస్ ఎక్కువ. ఎక్కువ మొత్తంలో ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తో ఎల్లవేళలా తినగలిగే పండ్లుగా డేట్స్ ను పిలుస్తుంటారు. డేట్స్ ఇచ్చే లాభాలు పొందాలంటే కచ్చితంగా రోజుకు రెండు ఖర్జూరాలు తినాలంటున్నారు న్యూట్రిషనిస్టులు.

డేట్స్ వలన కలిగే ఆరు లాభాలు:

**1. పేగు కదలికలు పెంచి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది**

ఈ పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ పేగు కదలికలకు తోడ్పడుతుందట. ఫలితంగా మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. నీళ్లలో కరిగే ఫైబర్ పేగుల్లోని వేస్టేజ్ గట్టిపడకుండా సహకరిస్తుంది. అదేవిధంగా కరగని ఫైబర్ పేగు కదలికలకు ఉపయోగపడుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**2. రోగ నిరోధక శక్తి పెంచే యాంటి ఆక్సిడెంట్స్**

రోజుకు రెండు డేట్స్ తినటం వలన బాడీలో యాంటి ఆక్సిడెంట్స్ పెరుగుతాయి. కణాలను యాంటి ఆక్సిడెంట్స్ అంటిపెట్టుకొని ఫ్రీ రాడికల్స్ పై పోరాడుతాయి. ఫ్రీ రాడికల్స్ స్థిరమైన కెమికల్స్.. వీటి వలన తరచుగా జ్వరం లాంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. డేట్స్ యాంటి ఆక్సిడెంట్స్ ను తగ్గించడంలో తోడ్పడతాయి. ఫ్లైవనాయిడ్స్ అనే యాంటి ఆక్సిడెంట్స్ డయాబెటిక్స్ (షుగర్) రాకుండా ఉపయోగపడతాయి. అల్జీమర్స్ (మతిమరుపు) ను తగ్గించడంలో కూడా కీలకంగా పనిచేస్తుంది. అదే విధంగా కొన్ని రకాల క్యాన్సర్ కణాలను నిర్మూలించడంలో ఈ ఫ్లైవనాయిడ్స్ తోడ్పడతాయి.

**3. దీర్ఘ కాలిక రోగాలను తగ్గించడం:**

యాంటి ఆక్సిడెంట్స్ కంపౌండ్స్ డేట్స్ లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్లైవనాయిడ్స్ ను డెవలప్ చేసి.. సెల్స్ (కణాలు) కు రక్షణ కవచంగా ఉంటాయి. యాంటి ఆక్సిడెంట్స్ బాడీలో తగ్గిపోతే.. ఆరోగ్యవంతమైన కణాల నుండి ఎలక్ట్రాన్స్ ను తీసుకుంటాయి. దీంతో కణాలా డ్యామేజ్ అవుతాయి. దీంతో దీర్ఘకాలిక రోగాలు వచ్చే అవకాశం ఉంది. డేట్స్ తినడం వలన లాంగ్ టర్మ్ ఇల్ నెస్ తగ్గిపోతుంది.

**4. డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది:**

డేట్స్ లో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉండటంతో టైప్ 2 డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుందట. 2020లో 100 మందిపై చేసిన ఓ అధ్యయనం ప్రకారం.. 16 రోజులు వరుసగా రోజుకు 3 కర్జూరాలు తినడం వలన డయాబెటిస్ కంట్రోల్ అయ్యిందట. అంతే కాకుండా బ్యాడ్ కొలెస్ట్రాల్ తగ్గి గుడ్ కొలెస్ట్రాల్ (%ఎణూ%) పెరిగిందట. డేట్స్ లో గ్లైసెమిక్ లేకపోవడం వలన బ్లడ్ షుగర్ పై ఎలాం టి ప్రభావం ఉండదట. అందుకే.. షుగర్ ఉన్నవాళ్లు.. డైట్ లో కర్జూరాను యాడ్ చేసుకోవడం మంచిది.

**5. ఎముకలు గట్టి పడటంలో తోడ్పడుతుంది:**

డేట్స్ లో ఎక్కువ మొత్తంలో మినరల్స్ ఉండటంతో బోన్స్ గట్టి పడటంలో చాలా తోడ్పడతాయి. అదే విధంగా ఎముకల్లో చీలికలు.. నొప్పి తదితర సమస్యలపై (ఆస్టియోపోరోసిస్) పోరాడుతుంది. డేట్స్ లో కాపర్, మ్యాంగనీస్, సెలెనియం మొదలైన మినరల్స్ ఉంటాయి. ఇవి మంచి ఎముకలు ఏర్పడటానికి ఉపయోగపడతాయి. రోజుకు రెండు డేట్స్ తింటే.. మీ ఎముకలు గట్టిపడతాయి.

**6. డేట్స్ తినటం వలన యవ్వనంగా (యంగ్) కనిపిస్తారు:**

మనుషుల్లో హార్మోల్లు ఏ విధంగా ఉపయోగపడతాయో.. అదే విధంగా ఫైటో హార్మోన్స్ (ప్లాంట్ హార్మోన్స్) మొక్కల్లో రీప్రొడక్షన్ (ప్రత్యుత్పత్తి), గ్రోత్ (పెరుగుదల) కు తోడ్పడతాయి. డేట్స్ లో ఫైటో హార్మోన్స్ ఉండటం వలన స్కిన్ (చర్మం) గ్లో వచ్చేలా చేసి మరింత యంగ్ లుక్ లో కనిపించేలా తోడ్పతాయి. స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ ల్లో కూడా ఈ ఫైటో హార్మోన్స్ వాడతారు. ఖర్జూర చెట్టు నుంచి తీసిన రసం స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ లో వాడుతున్నారంటే అవి చేసే మేలు ఎంతో ఆలోచించవచ్చు. ఆ ప్రొడక్ట్స్ ను వయసు మళ్లిన ఆవిడ కంటి భాగంగాలో రోజుకు రెండు సార్లు అప్లై చేయగా.. స్కిన్ ముడతలు తగ్గి.. యంగ్ లుక్ కనిపించిందట.


**చూశారా.. డేట్స్ వాడటం వలన ఎంత మేలు కలుగుతుందో. అందుకే .. డైలీ డేట్స్ మీ డైట్ లో ఉండేలా చూసుకోండి.**

## దేశంలోనే నెంబర్ వన్ అవినీతి పొలిటిషియన్ కేజ్రీవాల్: అమిత్ షా

హైదరాబాద్ పెన్ పవర్: ఆప్ అధినేత కేజ్రీవాల్ దేశంలోనే అత్యంత అవినీతి పొలిటిషియన్ అని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఢిల్లీలోని జేఎల్ఎన్ స్టేడియంలో బీజేపీ "జుగ్గీ బస్తీ ప్రధాన్ సమ్మేళనం" కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ మాట్లాడుతూ కేజ్రీవాల్ పై విరుచుకుపడ్డారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాదు ఆమ్ ఆద్మీ పార్టీకి కూడా ఆపదేనని ఎద్దేవా చేశారు. కేజ్రీవాల్‌కు ఒక చెడ్డ రాజకీయ నాయకుడిగా ఉండే అన్ని లోపాలు ఉన్నాయని.. దేశంలోనే నంబర్‌వన్ అవినీతి నాయకుడిగా ఆయన నిలిచారని విమర్శల వర్షం కురిపించారు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన వ్యక్తులు అవినీతి రికార్డులన్నింటినీ బద్దలు కొట్టారని సెటైర్ వేశారు.

"భంగపడిన వాగ్దానాలకు వ్యతిరేకంగా మురికివాడల ప్రజల బాధలను, అసౌకర్యాన్ని, ఆగ్రహాన్ని బీజేపీ విన్నది.. మీ సమస్యలన్నింటినీ జాబితా చేసి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు, ప్రధాని మోదీకి అందించింది.. మా మేనిఫెస్టో మీకు ఉపశమనం కలిగిస్తుంది" అని ఢిల్లీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 5వ తేదీ మీకు 'ఆప్-దా' నుంచి ఉపశమనం లభిస్తోందని అమిత్ అన్నారు. ఢిల్లీ మురికివాడల వాసులు అరవింద్ కేజ్రీవాల్ 'థగ్ రాజ్'కు ముగింపు పలుకుతారని పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజల డబ్బును ఉపయోగించి 'షీష్ మహల్' నిర్మించుకుని విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న కేజ్రీవాల్ వైఫల్యం వల్ల ప్రజలు మురికి మురికివాడలలో నివసించవలసి వస్తుందని ఫైర్ అయ్యారు. గౌరవప్రదమైన జీవితం, పక్కా ఇల్లు వంటి ప్రజల కలలను మోడీ ప్రభుత్వం నెరవేరుస్తోందని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ సిటీ నుంచి లక్ష వాహనాలు ఔట్: ఒక్క విజయవాడ వైపే 50 వేలు దాటాయి..



హైదరాబాద్ పెన్ పవర్: యాదాద్రి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా దగ్గర వాహనాల రద్దీ మళ్లీ పెరుగుతోంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సాయంత్రం కావడంతో సంక్రాంతి పండగకి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో టోల్ ప్లాజా దగ్గర రద్దీ పెరిగింది. హైదరాబాద్ సిటీ దాదాపుగా ఖాళీ అయ్యింది. హైదరాబాద్ సిటీ చుట్టూ ఉన్న నేషనల్ హైవేస్‌పై వాహనాల రద్దీపై హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ ను తలపించాయి. సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా.. సిటీ నుంచి పల్లెలకు వెళ్లే వాళ్లు అందరూ ఒకేసారి బయలుదేరటంతో జాతీయ రహదారులపై రద్దీ విపరీతంగా పెరిగింది.

హైదరాబాద్ నుంచి విజయవాడ జాతీయ రహదారిపై.. నేషనల్ హైవేపై 2025, జనవరి 11వ తేదీ సాయంత్రం వరకే 50 వేల వాహనాలు క్రాస్ అయినట్లు పంతంగి టోల్ ప్లాజా దగ్గర సిబ్బంది చెబుతుంది. అదే విధంగా హైదరాబాద్ నుంచి రాయలసీమకు వెళ్లే వాహనాలతో బెంగళూరు హైవే కూడా రద్దీగా మారింది.. ఈ రూట్ లో 20 వేల వాహనాలు వెళ్లినట్లు అంచనా వేస్తున్నారు.

ఇక హైదరాబాద్ నుంచి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రహదారుల్లోనూ విపరీతమైన రద్దీ కనిపించింది. ఓవరాల్ గా హైదరాబాద్ సిటీ నుంచి శనివారం సాయంత్రం 5 గంటల వరకు ఏకంగా లక్ష వాహనాలు సిటీ దాటి పల్లెలకు వెళ్లినట్లు అంచనా వేస్తున్నారు. ఈ లక్ష వాహనాలూ కార్లు, ప్రైవేట్ వెహికల్స్ ఇవి కాకుండా ఆర్టీసీ రెగ్యులర్ బస్సులు, ఆర్టీసీ స్పెషల్ బస్సులు.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు అదనంగా ఉన్నాయి.

## ఫార్ములా ఈ-రేసింగ్‌పై దానం నాగేందర్ వ్యాఖ్యలు... స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

- బీఆర్ఎస్‌కు అనుకూలంగా దానం నాగేందర్ వ్యాఖ్యలు
- దానం వ్యాఖ్యలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్న మహేశ్ కుమార్
- త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తామని వెల్లడి



హైదరాబాద్ పెన్ పవర్: ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత దానం వ్యాఖ్యలను పరిశీలిస్తామని, ఆ తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అందరి రిపోర్ట్ వద్ద కేసీ వేణుగోపాల్ వద్ద ఉందన్నారు. కాగా, దానం నాగేందర్ ఇటీవల మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేసుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందన్నారు. అందులో అవినీతి జరిగిందా? లేదా? ఇప్పుడే చెప్పలేమని వ్యాఖ్యానించారు. హైడ్రా కారణంగా ప్రజలకు నష్టం జరుగుతోందని తాను గతంలో చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని కూడా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ పైవిధంగా స్పందించారు. మహేశ్ కుమార్ గౌడ్ ఇంకా మాట్లాడుతూ... త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటిస్తామన్నారు. నాలుగు పేర్లు పరిశీలనలో ఉన్నాయన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి పేరు చాలామంది చెప్పారని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలకు మద్దతు ఇస్తామని వెల్లడించారు. పార్టీ నేతలంతా రానున్న 20 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని గట్టిగా పని చేయాలన్నారు. నెలాఖరు నాటికి పార్టీలో అన్ని కమిటీలు వేస్తామన్నారు. పని చేసిన వారికి పదవులు ఇస్తామన్నారు.

# తిరుపతిలో ఓ వ్యక్తిపై చిరుతపులి దాడి

తిరుపతి జూపార్క్ రోడ్ లో చిరుత కలకలం

సైన్స్ సెంటర్ వద్ద వ్యక్తిపై దాడి

తీవ్రంగా గాయపడిన వ్యక్తి




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆధ్యాత్మిక నగరం తిరుపతి శేషాచలం అడవులను ఆనుకుని ఉంటుందన్న సంగతి తెలిసిందే. తిరుపతి–తిరుమల కొండలపై వన్యప్రాణి సంచారం ఎక్కువగా ఉంటుంది. పలుసార్లు వన్య ప్రాణులు తిరుపతిలో జనావాసాల్లోకి వచ్చిన సంఘటనలు జరిగాయి. తాజాగా, తిరుపతిలోని జూపార్క్ రోడ్ లో చిరుతపులి కలకలం రేగింది. ఇక్కడి సైన్స్ సెంటర్ వద్ద చిరుతపులి ఓ వ్యక్తిపై దాడి చేసింది. ఆ వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. చిరుత బారినపడిన వ్యక్తిని టీటీడీ ఉద్యోగి మునికుమార్ గా గుర్తించారు. అతడు బైక్ పై వెళుతుండగా చిరుత దాడి చేసినట్టు తెలిసింది.

# కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు హైదరాబాద్ యువకుల మృతి

హైదరాబాద్ నుంచి కొండపోచమ్మకు వచ్చిన ఏడుగురు హైదరాబాద్ యువకులు

ఈత కోసం వెళ్లి ఐదుగురి మృతి

మృతి చెందిన వారిలో ఇద్దరు అన్నదమ్ములు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. జిల్లాలోని మార్కూర్ మండలం కొండపోచమ్మ సాగర్ డ్యాంలో పడి ఐదుగురు మృతి చెందారు. మృతులను ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ఆసుపత్రికి తరలించారు.

హైదరాబాద్ నగరానికి చెందిన ఏడుగురు యువకులు ఈరోజు కొండపోచమ్మ సాగర్‌కు వచ్చారు. వారు ఈత కోసం నీళ్లలోకి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ ఐదుగురు నీట మునిగి చనిపోయారు. మిగిలిన ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలియగానే స్థానిక పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు.

# వామ్మో... హైదరాబాద్ నుంచి విశాఖకు నాలుగు రెట్లు పెరిగిన విమాన ఛార్జీ!

- ప్రజలంతా సొంతూళ్లకు వెలుతుండటంతో కిక్కిరిసిపోతున్న బస్సులు, రైళ్లు
- ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్న ప్రయాణికులు
- ఈ క్రమంలో విమాన టికెట్లకు భారీగా డిమాండ్
- శని, ఆదివారం నాడు హైదరాబాద్ నుంచి విశాఖకు విమాన టికెట్ ధర రూ. 17,500
- సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖకు రూ. 3,400 నుంచి రూ. 4,000




**హైదరాబాద్ పెన్ పవర్:**పండగపూట సొంతూరికి వెళ్లాలనుకునే వారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. ప్రజలంతా పెద్ద ఎత్తున్న సొంతూళ్లకు క్యూకడుతుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు ఏర్పాటు చేస్తున్నా అవి కూడా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. దాంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరిస్తున్నారు. ఈ క్రమంలో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ ఏర్పడి, ఛార్జీలు ఆకాశాన్నంటుతున్నాయి. హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్లేవారికి విమాన టికెట్ల ధరలు షాక్ ఇస్తున్నాయి. ఇవాళ, రేపు హైదరాబాద్ నుంచి విశాఖకు విమాన టికెట్ ధరలు రూ. 17,500కు పైగా ఉండటం గమనార్హం. ఇక బెంగళూరు నుంచి వైజాగ్‌కు వెళ్లాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. కాగా, సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖకు కనీస ధర రూ. 3,400 నుంచి రూ. 4,000 ఉంటే... ఇప్పుడు అది మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. ఇక చేసేదేమీలేక కొందరు సొంతూరికి వెళ్లాలనే తాపత్రయంలో వేలకు వేలు పెట్టుకుని మరీ ప్రయాణాలు చేస్తున్నారు.

# 10 గంటల్లో ప్రపంచాన్ని మార్చేయొచ్చు: ఆనంద్ మహీంద్రా

ఢిల్లీలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్–2025 సదస్సు

హాజరైన ఆనంద్ మహీంద్రా

వారానికి 70–90 గంటలు పనిచేయాలన్న నారాయణమూర్తి వ్యాఖ్యలపై స్పందన

నాణ్యతో కూడిన పని కొన్ని గంటలు చేసినా చాలన్న ఆనంద్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్–2025 సదస్సులో ప్రముఖ వ్యాపారవేత్త, మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్వాలిటీ వర్క్ అవసరమని అన్నారు. ఎంత పనిచేశారన్నది ముఖ్యం కాదు... ఎంత నాణ్యతతో పనిచేశారన్నదే ముఖ్యమని అభిప్రాయపడ్డారు. పని–పని గంటలు–సమతుల్యత అనే టాపిక్ పై ఆనంద్ మహీంద్రా ప్రసంగించారు.

రోజులో అధిక గంటలు పనిచేయాలన్న ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ప్రస్తావించారు. “నాకు నారాయణమూర్తి గారన్నా, ఇతర కార్పొరేట్ దిగ్గజాలన్నా చాలా గౌరవం ఉంది. అయితే నా ఉద్దేశం ఏంటంటే... ఎంతసేపు పనిచేశావన్నది ముఖ్యం కాదు... పనిలో నాణ్యత ముఖ్యం. అందుకే వారంలో 70 గంటలు, 90 గంటలు పనిచేయడం కంటే... నాణ్యత కూడిన పని చేయడంపై దృష్టి సారించాలి. నాణ్యమైన పని 10 గంటలు చేసినా చాలు... ప్రపంచాన్నే మార్చేయొచ్చు” అని ఆనంద్ మహీంద్రా వ్యాఖ్యానించారు.




ఉద్యోగులు రోజులో ఎన్ని గంటలు పనిచేస్తే బాగుంటుందన్న ప్రశ్నకు కూడా ఆనంద్ బదులిచ్చారు. “ఇది రోజులో ఇన్ని గంటలే పనిచేయాలన్న టైమ్ కు సంబంధించిన విషయం కాదు. పనిలో నాణ్యత ఎలా ఉండాలన్న దాని గురించి నన్నడగండి... నేను చెబుతాను. కచ్చితంగా ఇన్ని గంటలు పనిచేయాలని మాత్రం నేను చెప్పను” అని స్పష్టం చేశారు.

ఇక, ఈ వయసులోనే ఎంతో ఎనర్జిటిక్ గా ఎలా పనిచేస్తారన్న ప్రశ్నకు ఆనంద్ ఏమన్నారంటే... యువతతో మాట్లాడడం ద్వారా నా బ్యాటరీలను చార్జ్ చేసుకుంటాను... యువతరం ప్రతినిధులతో మాట్లాడితే కొత్త ఉత్తేజం కలుగుతుంది, అదే తనను నడిపిస్తుందని అన్నారు.

## పంతంగి టోల్ ప్లాజా మీదుగా వెళ్లే పబ్లిక్‌కు

# చౌటుప్పల్ ఏసీపీ కీలక సూచన

**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతికి పంతంగి టోల్ ప్లాజా మీదుగా సొంతూళ్లకు వెళ్లే పబ్లిక్ కు, మరీ ముఖ్యంగా వాహనదారులకు చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి కీలక సూచన చేశారు. పంతంగి టోల్ ప్లాజా దగ్గర వచ్చిన వాహనాలను వచ్చినట్టే పంపిస్తున్నామని, వాహనాదారులు నెమ్మదిగా వెళ్లాలని ఆయన సూచించారు. చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డితో వీ6 నిర్వహించిన ఫేస్ టూ ఫేస్ లో ఆయన కీలక విషయాలను వెల్లడించారు. సాయంత్రం అయింది కాబట్టి ఇంకా వాహనాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, ఉదయం అబ్దుల్లాపూర్ మెట్ దగ్గర రోడ్డు మరమ్మత్తు కారణంగా ట్రాఫిక్ జాం ఏర్పడిందని ఆయన చెప్పారు.

రాచకొండ కమిషనరేట్ లోని ట్రాఫిక్ పోలీసులు, పోలీసుల సహకారంతో వాహనాలను క్లియర్ చేస్తున్నారని తెలిపారు. తిరుగు ప్రయాణంలో కూడా వాహనాల సంఖ్య ఇలానే ఉంటుందని, రాత్రి ప్రైవేట్ ట్రావెల్స్ వల్ల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, రాత్రి సమయంలో ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా,



నెమ్మదిగా వెళ్లాలని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి సూచించారు. ఇదిలా ఉండగా.. అబ్దుల్లాపూర్ మెంట్ నుంచి చౌటుప్పల్, పంతంగి టోల్ గేట్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు 5 కిలోమీటర్ల మేర వాహనాలు జామ్ అయిపోయి నెమ్మదిగా కదులుతున్నాయి.

%ూశ్రీంశీ =ఝuస% :- హైదరాబాద్ సిటీ నుంచి లక్ష వాహనాలు ఔట్

హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లే రహదారిపై ఫుల్ ట్రాఫిక్ జామ్ తో అవుతుండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అబ్దుల్లాపూర్ మెట్, అంబర్ పేట్, ఓఆర్ఆర్ పరిసర ప్రాంతాల్లో వాహనాలు బారులు తీరాయి. సంక్రాంతి కావడంతో హైదరాబాద్ నుంచి ఆంధ్రాకు భారీగా వాహనాలు వెళుతున్నాయి.

## ఐటీ సోదాల్లో బయటపడ్డ మొసళ్లు..

# షాక్‌కు గురైన అధికారులు

- ఓ వ్యాపారి నివాసంలో ఐటీ సోదాలు నిర్వహిస్తుండగా గుర్తింపు
- ఐటీ అధికారుల సమాచారంతో వెళ్లి కాపాడిన ఫారెస్ట్ అధికారులు
- మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో వెలుగుచూసిన ఘటన



**హైదరాబాద్ పెన్ పవర్:**మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో ఓ ఇంట్లో ఐటీ సోదాలు నిర్వహించిన ఆదాయ పన్ను విభాగం అధికారులు షాక్‌కు గురయ్యారు. బీడీ తయారీదారు, భవన నిర్మాణ కాంట్రాక్టర్ అయిన బీజేపీ మాజీ కార్పొరేటర్ రాజేశ్ కేసర్వాణికి చెందిన నివాసంలో అధికారులు కొన్ని మొసళ్లను గుర్తించారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫారెస్టు ఆఫీసర్లు అక్కడికి చేరుకొని మొసళ్లను రక్షించారు. ఐటీ అధికారుల నుంచి సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి వన్యప్రాణులను రక్షించామని మధ్యప్రదేశ్ ఫారెస్ట్ ఫోర్స్ హెడ్ అసీమ్ శ్రీవాస్తవ తెలిపారు. వన్యప్రాణి సంరక్షణ చట్టాల కింద కేసులు నమోదు చేశామని, తదుపరి చర్యలు తీసుకోనున్నామని వెల్లడించారు. మొసళ్ల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్నామని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని కోర్టుకు తెలియజేయాల్సి ఉంటుందని, కోర్ట్ ఆదేశాల ప్రకారం కేసులో ముందుకు వెళ్తామని శ్రీవాస్తవ వివరించారు. అయితే, రాజేశ్ కేసర్వాణి నివాసంలో ఎన్ని మొసళ్లను రక్షించారనే విషయాన్ని శ్రీవాస్తవ చెప్పలేదు.

వ్యాపారి అయిన రాజేశ్‌కు సంబంధించిన స్థలాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు ఈ విషయం బయటపడిందని అన్నారు. నాలుగు మొసళ్లను రక్షించినట్టు అటవీశాఖ వర్గాలు తెలిపినట్టు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

## నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

### గంజి కవితపై అవినీతి ఆరోపణలు

### ఆమె అక్రమాలపై లేఖ విడుదల చేసిన సొంత శాఖ సిబ్బంది

### సమగ్ర విచారణ తర్వాత ఆమెను సస్పెండ్ చేసే అవకాశం




**హైదరాబాద్ పెన్ పవర్:**నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ గంజి కవితపై వేటు పడింది. ఆమెను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అవినీతి, అక్రమ వసూళ్ల ఆరోపణల మీద ఆమెపై చర్యలు తీసుకున్నారు. గంజి కవితపై సొంత శాఖ సిబ్బందే ఉన్నతాధికారులకు లేఖ రాయడం గమనార్హం. ఆమె అక్రమాలను పేర్కొంటూ ఏకంగా 9 పేజీల లేఖను వారు విడుదల చేశారు. ఇంటెలిజెన్స్ విభాగంలో పోస్టింగ్ ల కోసం ఆమె లంచాలు వసూలు చేసినట్టు లేఖలో వారు పేర్కొన్నారు. సిబ్బందితో అధిక వడ్డీ, రియలెస్టేట్ వ్యాపారం చేయించారని తెలిపారు. ఈ క్రమంలోనే ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఆమె ఏడేళ్లు పని చేశారు. ఈ కాలంలో ఆమె గుట్కా, రేషన్ మాఫియాల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడినట్టు సమాచారం. సొంత సిబ్బందిని కూడా ఆమె వదల్లేదని చెపుతున్నారు. నలుగురు కానిస్టేబుళ్లతో ఆమె దందా నడిపించినట్లు తెలుస్తోంది. సమగ్ర విచారణ అనంతరం ఆమెను సస్పెండ్ చేసే అవకాశం ఉంది.

## ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల్లో కోడి పందేల బరులను ధ్వంసం చేసిన పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే సంక్రాంతి సందడి నెలకొంది. హైదరాబాద్ నుంచి జనాలు సంక్రాంతి కోసం స్వగ్రామాలకు బయల్దేరుతున్నారు. ఇక కోస్తాంధ్రలో పందేలరాయుళ్లు కోడిపందేలకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో కోడి పందేల బరులు రెడీ అయిపోయాయి. ఈ నేపథ్యంలో కోడిపందేలపై పోలీసులు ఉక్కుపాదం మోపే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని పలు గ్రామాల్లో కోడిపందేల బరులను పోలీసులు ధ్వంసం చేశారు. కోడిపందేల నిర్వాహకులకు జంగారెడ్డిగూడెం డీఎస్పీ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. కోడిపందేలు, గుండాట, కోతాటలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఏలూరు జిల్లా నూజివీడు, ఆగిరిపల్లి మండలాల్లో బరులను ట్రాక్టర్లతో పోలీసులు దున్నించారు. కోడిపందేలకు అనుమతులు లేవని నిర్వాహకులను పోలీసులు హెచ్చరించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలంలో కూడా బరులను ట్రాక్టర్లతో దున్నించారు. సంక్రాంతికి మూడు రోజుల పాటు కోడిపందేలకు అనుమతి వస్తుందనే ధీమాతో నిర్వాహకులు బరులను సిద్ధం చేశారు. అయితే, చిన్న సమాచారం అందినా పోలీసులు అక్కడకు వచ్చి బరులను ధ్వంసం చేస్తున్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్రం నాःఅ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోడీ 'జాట్ సమాజానికి' ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా నాःఅ జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని నాःఅ జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, నాःఅలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని నాःఅలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరులు అభిప్రాయాన్ని తీసుకుంటారు. అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టపరమైన అంశాలను పరిశీలిస్తారు.దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు. దేశంలోని ఉభయ సభలలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దానిని రాష్ట్రపతికి పంపుతారు.రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత, బిల్లుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది. ఆ తరువాత ఆ కులం నాःఅ జాబితాలో చేర్చబడుతుంది.

## భవనం కూలి జేపీబీ డ్రైవర్ దుర్మరణం

**హైదరాబాద్ పెన్ పవర్:**అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో ప్రమాదం జరిగింది. మదనపల్లె మండలంలోని సీటీఎం స్పిన్నింగ్ మిల్లు భవనం కూల్చుతుండగా అపశృతి చోటుచేసుకుంది. జేసీబి డ్రైవర్ పైన భవనం కూలడంతో అతను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు ఘటన తీవ్ర కలకలం రేపింది. మృతుడు వివరాలు, ఎవరనేది ఇంక తెలియ రాలేదు. డిఎస్పి కొండయ్య నాయుడుకు సమాచారం అందడంతో స్థానిక తాలూకా పోలీసులకు విషయం చేరవేశారు. ఘటన స్థలానికి చేరుకున్న తాలూక పోలీసులు దర్యాప్తుచేపట్టారు

## ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించిన ఆశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్నికల ముందు రూ.18వేల వేతనం చెల్లిస్తామంటూ మాటిచ్చి ఇప్పుడు పత్తా లేడని పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఇంటిని ఆశా వర్కర్లు ముట్టడించారు. పరిగి ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, మా హామీలు నెరవేరుస్తామంటూ మాటిచ్చి.. ఇప్పుడు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేసారు ఆశాలు. రూ.18వేల వేతనం చెల్లిస్తామంటూ మాటిచ్చి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి వినతిపత్రం ఇద్దామంటే తీస్కునే నాథుడే లేరని ఆశా వర్కర్లు వాపోయారు

# బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

**హైదరాబాద్ పెన్ పవర్:**

సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ




ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళు ళ్ళకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆయన భారీగా డబ్బు సంపాదించారు. తన తండ్రి సంపాదించిన డబ్బు ద్వారా బీడీల వ్యాపారం చేసిన రాథోడ్.. ఆ తర్వాత అంచలంచలుగా ఎదిగాడు. చివరికి ఐటీ అధికారులకు ఇలా చిక్కాడు.

# కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి

- 46 , రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్నరైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా
- వైరా లో సంఘీభావ ప్రదర్శన




**హైదరాబాద్ పెన్ పవర్:**వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనేరీ లో 46 రోజుల నుంచి నిరవధిక నిరహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా గురువారం వైరా లో సంఘీభావం గా రైతులు ప్రదర్శన నిర్వహించారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయం చేస్తున్న రైతులు సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు,గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు మరోవైపు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,సంక్రాంతి నర్సయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు ,సంక్రాంతి పురుషోత్తం, మచ్చా కృష్ణ మూర్తి, రుద్రాక్షల నరసింహాచారి, పారుపల్లి శ్రీనాథ్,వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ,పాసుంగలపాటి చలపతిరావు, మాడపాటి మల్లిఖార్జున్, వేల్పుల రాములు, అమరనేని కృష్ణ,కొంగర సుధాకర్, పాషా,చిత్తారు లక్ష్మణ్, నూకల వెంకటేశ్వరరావు,దెవభక్తిని వెంకటేశ్వరరావు,దొసపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి

**ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు.**




**హైదరాబాద్ పెన్ పవర్:**.శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మరియు మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు మేము బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు.

జిల్లా ప్రిన్సిపాల్ ఊ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.

ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అని దానిని సహకారం చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు.

ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యుడు పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి లు హైకోర్టు జడ్జిని మరియు జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో పలు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం



**హైదరాబాద్ పెన్ పవర్:**హుస్నాబాద్ నియోజక వర్గంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. 10 వ వార్డు (జీ ఆర్ రెడ్డి కాలని లో) 50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ఊ మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,సింగిల్ విండో చైర్మన్ శివయ్య,కౌన్సిలర్లు ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ బంక చందు,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.మంత్రి పొన్నం మాట్లాడుతూ జీ ఆర్ ఆర్ కాలని లోని రోడ్లు మురికి కాలువల నిర్మాణాలను శంఖు స్థాపన చేసుకున్నాం. ముంపు బాధితుల సమస్యలు తెలుసు మేము లోయర్ మనేర్ డాం నిర్వసితులేం విలువైన భూమిని అప్పుడు 1800 లకి ఎకరం ఇచ్చినం. ఎన్నిక కాగానే మీ సమస్య పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరకు వెళ్లిన మార్చ్ తరువాత చేద్దామన్నారు. ముంపు గ్రామాల సమస్యలు ఏమున్నా మార్చ్ తరువాత మీ సమస్యలు అన్ని పరిష్కారం చేస్తాం ఆధి నా బాధ్యత అని అన్నారు. పట్టణంలో 20 కా వార్డుల్లో రోడ్లు , మురికి కాలువల నిర్మాణానికి 50 లక్షలు చొప్పున ఇస్తున్నాం .పది సంఘాలకు 45 లక్షల చొప్పున ఇచ్చాం . హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ అభివృద్ధికి శంఖు స్థాపన చేసుకున్నాం. ఈ కాలని రోడ్లు నిర్మాణానికి ప్రత్యేకంగా 10 లక్షలు ఇస్తున్నాం. టాక్స్ రావాలి ఆదాయం రావాలి హక్కు రావాలి. ప్రభుత్వం నిబంధనలో మీరు ఉండలని కోరుకుంటున్నారు.. మున్సిపల్ శాఖ తో మాట్లాడి మీ సమస్య పరిష్కారం చేస్తా. ఈ కాలని లో వెంటనే ఓపెన్ జిమ్ ప్రారంభం చేస్తా. అమ్మ వారి గుడి ప్రారంభం చేయండి.. నేను వ్యక్తిగతంగా 50 వేలు ఇస్తాను..నిర్మాణం లో భాగస్వామ్యం తీసుకుంటా . డ్రింకింగ్ వాటర్ మిషన్ భగీరథ కింద నా అమృత్ కింద నా అందిస్తాం. నియోజవర్గం లో ఒక బిందె కూడా. బయటకు వచ్చి నిరసనలు ఉండకూడదు. గత సంవత్సరం కూడా ముందే మంచినీటి సమస్య లేకుండా ప్లాన్ చేసామని అన్నారు.ఆరోగ్యానికి ,వ్యవసాయానికి నా ప్రాధాన్యం. గౌరవెల్లి,మిడ్ మానేరు, మల్లన్న సాగర్ కు సంబంధించిన కేసులు ఎత్తివేయాలని గౌరవ ముఖ్యమంత్రి ని కోరుతున్నా. నా మీద కేసులు ఉన్నాయి.. ముఖ్యమంత్రి మీద కూడా కేసులు ఉన్నాయి..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి కొన్ని ఇంట్లో కూర్చొని చేసే పనులు ఉన్నాయిసెట్విన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి ఆసక్తి ఉన్నవారు శిక్షణ తీసుకోండి..మెప్మా ద్వారా మీకు ఏ పథకాలు ఉన్నాయనేది చూస్తారు. ఆర్థికంగా వెసులుబాటు ఉండే కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ..

## మీ వాహనాల ఫాస్ట్ ట్యాగ్లను ముందే రీఛార్జ్ చేయించండి

**హైదరాబాద్ పెన్ పవర్:**:రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు చౌటుప్పల్ పరిధిలోని పంతంగి, బీబీనగర్ టోల్గేట్ వద్ద వాహనాల అధిక రద్దీమూలంగా వేచి ఉండడం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం వృధా కావడంతో పాటు అనవసర అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. అందువల్ల వాహదారులు టోల్గేట్ వద్ద అధిక సమయం వెచ్చించకుండా ఉండేందుకు ముందస్తుగానే తమ వాహనాలకు ఫాస్ట్ ట్యాగ్లను రీఛార్జి చేయించుకోవాల్సిందిగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. దీనివల్ల తమ గమ్యస్థానాలకు త్వరగా చేరుకునే అవకాశం ఉంది.

## రేవంత్ కు బండి సంజయ్ ఏజెంటు


**హైదరాబాద్ పెన్ పవర్:**:రేవంత్ కేసీఆర్ కుటుంబాల నడుమ చీకటి ఒప్పందం ఉందన్న బండి సంజయ్ వ్యాఖ్యల పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ ని తిడితే కాంగ్రెస్ నేతలకు రాని కోపం బండికి ఎందుకు. రేవంత్ పై బండికి ప్రేమ పొంగుకొస్తుంది ఏంటీ మీ మధ్య సంబంధమని ప్రశ్నించారు. బండిది నిజంగా బీజేపీ రక్తమైతే రేవంత్ ప్రజా వ్యతిరేక విధానాలు పై పోరాటం చేయాలి. రేవంత్ , బండి సంజయ్ మధ్యనే అంతర్గత లావాదేవీలున్నాయని బీజేపీ నేతలే అంటున్నారు. రేవంత్ తో సంబంధాలున్నాయనే బండిని రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించారని బీజేపీ నేతలే ఆరోపించారు. వాగ్ధానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ని బీజేపీ ఏనాడు నిలదీయలేదు. రైతులను , మహిళలను అరాచకంగా అరెస్ట్ చేస్తుంటే బీజేపీ ఎందుకు రేవంత్ ని ప్రశ్నించడంలేదు. కేంద్రంలో కాంగ్రెస్ ని వ్యతిరేకిస్తున్న బీజేపీ రాష్ట్రంలో ఎందుకు స్పందించడంలేదు. కాంగ్రెస్ ని వదిలి బీ ఆర్ ఎస్ , కేసీఆర్ పై బీజేపీ కి ఎందుకు విష ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ మా శత్రువంటూనే ప్రజల కోసం పోరాడుతున్న కె టీ ఆర్ ని అరెస్ట్ చేయమనడం బీజేపీ దిగజారుడుతనమే. రేవంత్ గొంతు వినిపిస్తున్న బండి సంజయే రేవంత్ కి నిజమైన ఏజెంట్. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ , బీజేపీ రెండూ ఒక్కటే. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. రైతు భరోసా పై ప్రజా ఉద్యమం చేస్తామని చెత్త కేసులు మోపుతున్నారని అన్నారు.

## అల్ఫా జోలం గ్యాంగ్ అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వారాల కింద 350 గ్రాముల అల్ఫాజోలం పట్టుకున్నాం. పట్టుబడ్డ అల్ఫాజోలం కోసం విచారణ చేస్తే షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయని జిల్లా ఎస్పీ రూపేష్ వెల్లడించారు. సుధీర్ గౌడ్ మెదక్ జిల్లా వాసి రియల్ ఎస్టేట్ చేస్తూ ఆల్ఫాజోలం తయారు చేస్తున్నాడు. ఒరిస్సాకి చెందిన బిశ్వేసర్ సింగ్ అనే కార్మికుడితో కలిసి ఆల్ఫాజోలం వ్యాపారం చేస్తున్నాడు. సుధీర్ గౌడ్, భార్య శ్రీవాణి ముత్తంగికి చెందిన ఓ పంతులుతో కలిసి వ్యాపారం మొదలు పెట్టారు. రాచకొండ కమిషనరేట్ అబ్దుల్లాపూర్ మెట్ లో ఓ పాడుబడ్డ కంపెనీని తీసుకున్నారు. లండన్ లో పీజీ చదువుతున్న ఓ విద్యార్థి అల్ఫాజోలం తయారీకి సహకరించాడు. ఈ కేసులో ఇప్పటివరకు 8 మందిని అరెస్ట్ చేశాం...9 మంది పరారీలో ఉన్నారు. 8 కోట్లతో కంపెనీ తీసుకుని...2 కోట్లతో మరమ్మతులు చేయించారు. మెడికల్ కంపెనీకి పర్మిషన్ తీసుకుని లోపల మాత్రం ఆల్ఫాజోలం తయారు చేస్తున్నారు. తయారు చేసిన అల్ఫా జోలాన్ని హైదరాబాద్, సంగారెడ్డి, సిద్దిపేట, కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అమ్మారు. ఆల్ఫాజోలం తయారు చేస్తూ ప్లాట్లు, విల్లాలు, భూములు తీసుకున్నారు. ఆల్ఫాజోలం అమ్మి గత ఏడాదిలో 20 కోట్లు సంపాదించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లకు ఆల్ఫాజోలం సరఫరా చేసి 60 కోట్ల వరకు సంపాదించారని అన్నారు.

# సంక్రాంతి స్పెషల్: పతంగుల పండుగకి హైదరాబాద్ రెడీ

*సంక్రాంతి వచ్చిందంటే జోష్ అంతా ఇంతా కాదు. పల్లె, పట్నం.. ఎక్కడ చూసినా పతంగులు కనిపిస్తుంటాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా అంతా జాలీగా పతంగుల ఎగరేస్తుంటారు. ట్రెండ్కి తగ్గట్లే వెరైటీ పతంగులు మార్కెట్లో దొరుకుతున్నాయి. దేశంలో అతిపెద్ద పతంగుల మార్కెట్లలో 'హైదరాబాద్' ఒకటి. మరి ఈసారి 'పతంగుల పండక్కి' ఇక్కడ సందడి ఎలా ఉందో చూద్దాం...*



**హైదరాబాద్ పెన్ పవర్:**నగరంలోని చార్మినార్ దగ్గర ఉండే గుల్జార్ హౌజ్ పతంగుల అమ్మకానికి అడ్డా. గుల్జార్ హౌజ్ పాటు మూసాబౌలి, దూల్ పేట్, బేగంబజార్, లా లేదర్వాజా ప్రాంతాలూ ఇదే ఆదరణ పొందాయి. నగరంతోపాటు మిగతా జిల్లాల నుంచి.. ఇతర రాష్ట్రాల నుంచి గుత్తగా పతంగులను కొనుక్కె ళు ంటారు. సంక్రాంతికి నెలన్నర ముందు నుంచే ఇక్కడి స్టార్స్లో పతంగుల అమ్మకాలు జోరం దుకుంటాయి. దీనికితోడు ఈసారి నెలకొన్న కొన్ని పరిస్థితులు వ్యాపారుల్లో కొత్త జోష్న నింపుతున్నాయి. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలు ప్లాస్టిక్ పై నిషేధం విధించాయి. దీంతో సంప్రదాయ పతం గులకు డిమాండ్ పెరిగింది. ఇంకోవైపు నిషేధిత మాంజాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని తెలంగాణ ప్రకటించింది.

## రిస్క్ బిజినెస్

ధూల్ పేట్, మంగళ్ పాట్, యాకుత్పురా, దవీ రిపుర, పట్టేపల్లి ప్రాంతాల్లో వందల కుటుంబాలు పతంగులు తయారు చేస్తున్నాయి. గతంలో వీళ్లలో చాలా మంది గుడుంబా వ్యాపారం చేసినవాళ్లే.అయితే ఇంతకు ముందు కంటే వ్యాపారం కాస్త తగ్గిందని.. అయినా హ్యాపీగా ఉన్నామని వ్యాపా రులు అంటున్నారు. 'గుడుంబా పని చేసేప్పుడు ఎప్పుడు ఏం జరుగుతుందోనని టెన్షన్ పడేవాళ్లం. కానీ, ఈ పతంగుల వ్యాపారం మా జీవితాల్ని మార్చేసింది. నిజాయితీగా పని చేసుకుంటు న్నాం. కాకపోతే ఈ బిజినెస్లో పెద్దగా లాభం ఉండదు. అయినప్పటికీ సంతోషంగా.. సొసైటీలో గౌరవంగా బతుకుతున్నాం' అని ధరమ్ సింగ్ అనే వ్యక్తి చెబుతున్నాడు.

## బల్క్ దెబ్బతీసింది

సంప్రదాయ(ప్లాస్టికేతర) పతంగులకు మార్కె ట్లో డిమాండ్ పెరిగింది. ఒక్కో కుటుంబంలో ముగ్గురు కష్టపడినా ఒక్క రోజులో 200 పతంగులు తయారు చేస్తున్నారు. పతంగి తయారీ, మార్కెట్ లోకి తీసుకెళ్లడానికి రవాణా చార్జీలతోసహా) 30 నుంచి వంద రూపాయల దాకా ఖర్చవుతుంది. తక్కువలో తక్కువ మూడు నుంచి ఇరవై రూపాయల మధ్య పతంగులను అమ్ముతున్నారు. కొన్నింటికి సైజు, డిజైన్లను బట్టి రేట్ ఫిక్స్ చేస్తున్నారు. ఈసారి దీపావళి పండుగ అయిన వెంటనే పని ప్రారంభించారు. స్థానికంగా తయారు చేయడమే కాకుండా కొన్నింటిని ప్రత్యేకంగా ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి అమ్ముతున్నారు. 'మన దగ్గర పతంగులు కొనేవా ళ్లు కొంచెం తగ్గిపోయారు. అయితే కొన్ని రాష్ట్రాలు ప్లాస్టిక్ పై నిషేధం విధించాయి. దీంతో అక్కడి వ్యాపారస్తులు ఇతర రకాల పతంగుల కోసం మా దగ్గరికి వస్తున్నారు. కానీ, ఈ బూమ్ను మేం సరిగ్గా వాడుకోలేకపోతున్నాం. తెలివిగా కొందరు ముందుగానే పతంగుల్ని మా నుంచి బల్క్ గా కొను గోళ్లు చేశారు. పైగా వెరైటీ డిజైన్లతో మేం పూర్తిగా సన్నద్ధం కాలేకపోయాం. కానీ, వచ్చే ఏడాదికి హ్యాపీగా ఎగరేస్తాపూర్తిగా సిద్ధంగా ఉంటాం' అని జల్లి హనుమాన్ ప్రాంతానికి చెందిన నర్సింగ్ రావు చెబుతున్నాడు.

## స్పెషల్ అట్రాక్షన్

దేవుళ్లు, ప్రముఖులు, సినిమాలు, కార్టూన్ల చిత్రాలతో పతంగులను రకరకాల డిజైన్లలో రూపొందిస్తుంటారు. మామూలుగా పేపర్, మెటల్, ప్లాస్టిక్ చేసిన పతంగులు మార్కెట్లో కనిపిస్తుంటాయి. అయితే ఈసారి గోల్డ్, సిల్వర్ పతంగులు హైదరాబాద్ మార్కెట్లో ఆకర్షణగా నిలుస్తున్నాయి. పండగకి గిఫ్ట్ ఇద్దామనుకునేవాళ్లకు ఇది మంచి ఆప్షన్. బంగారం, వెండి పూతలతో పతంగులను చిన్న చిన్న గిఫ్ట్ ప్యాక్లు రూపంలో తయారుచేసి అమ్ముతున్నారు. ఒక గ్రామ్ గోల్డ్ కోటెడ్ గిఫ్ట్ ప్యాక్ ధర 200-500 రూపాయల మధ్య ఉంటోంది. సిల్వర్ ప్యాక్ ధర 850 రూపాయలు. వీటితోపాటు జర్మన్ సిల్వర్, మెటల్ రైట్ గిఫ్ట్ ప్యాక్లు కనిపిస్తున్నాయి. మరోవైపు 'సిల్వర్ చక్రి', 'సీసం ఫుడ్', జైపూర్ మీనా' ఆర్ట్ వర్క్ తో కూడిన గిఫ్ట్ ప్యాక్లు జోరుగా అమ్ముడుపోతున్నాయి. కాకపోతే వీటి ధర కొంచెం ఎక్కువయినప్పటికీ గుజరాతీ, మార్వాడీ ప్రజలు కొనుగోలు చేస్తున్నారు.

## బిగ్ ఫెస్టివల్

పిల్లలకు, పెద్దలకు సంక్రాంతి సెలవుల్లోపతంగులను ఎగరేయడమే మంచి హుషారునిచ్చే ప్రక్రియ. అందుకే తెలంగాణ సర్కారు హైదరాబాద్లో అంతర్జాతీయ పరంగుల పండుగ నిర్వహిస్తోంది. సికింద్రాబాద్ పరేడ్ మైదానం నెల 13, 14, 15 తేదీల్లో మొత్తం పతంగులతో నిండిపోనుంది. తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ వేడుకల్లో 11 దేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారు. అమ్మాయిల చదువు.. ప్రపంచ మార్పునకు నాంది థీమ్ ఈసారి పతంగుల పండుగను నిర్వహిస్తున్నారు. కైట్ ఫెస్టివల్కు అనుబంధంగా ఇంటర్ నేషనల్ స్వీట్ ఫెస్టివల్ కూడా నిర్వహించనున్నారు.

## ట్రెడిషనల్ మాంజా

చైనా మాంజా పై నిషేధంతో 'సంప్రదాయ(లోకల్) మాంజా'కి డిమాండ్ పెరిగింది. మూసీ నది తీర ప్రాంతం... మంగళ హట్ ఏరియాల్లో మాంజా తయారీదారులు ఎక్కువగా కనిపిస్తుంటారు. లోకల్ తోపాటు బరేలీ, గన్, కృష్ణ, సిక్స్ కాట్, నైన్ కాట్, 12 కాట్.. ఇలా రకరకాల మాంజాలను, వాటిని చుట్టే ఛరఖాలనూ ఇక్కడే తయారు చేస్తు న్నారు. గ్లాస్ పౌడర్ తయారు చేసే మాంజా కోసం ఇరవై వేల రూపాయల దాకా ఖర్చు చేస్తారు. దానిని మార్కెట్లో లో 28 వేల నుంచి 35 వేల దాకా అమ్ముకుంటారు. హుస్సేనీ అలం, గుల్జార్ హౌజ్, ధూల్ పేట్ మార్కెట్ లో సంప్రదాయ మాంజాబ్ ఫుల్ గిరాకీ ఉంటోంది. మహ్మద్ జావెద్ కుటుంబానికి నాలుగు తరాలుగా ఇదే పని. ఆయన కూడా.నాలుగు దశాబ్దాలుగా ఈ వృత్తిలో ఉన్నాడు. పొద్దున మూడింటికే లేచి పనిలో దిగుతాడు. మాంజా త్వరగా ఆరిపోయి.. మార్కెట్లో వెళ్తే ఆరోజే. డబ్బు చేతికందుతుందని అంటున్నాడు జావెద్. చైనీస్ మాంజాపై నిషేధం మా లాంటి వాళ్లకు ఆసరా ఇస్తోంది'ని మహ్మద్ దిల్దార్ ఖాన్ అంటున్నాడు. అయితే పశ్చిమ బెంగాల్, ఢిల్లీ నుంచి మాత్రం మాంజా వ్యాపారంలో విపరీతంగా పోటీ ఉంటోందట.

## తగ్గిపోయింర్రు

పతంగులు తయారు చేసే కుటుంబాలు చాలా వరకు తగ్గిపోయాయి. సరిగ్గా పతంగుల వ్యాపారం ఊపందుకున్న టైమ్లోనే.. పని చేసేవాళ్లు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని కొందరు వ్యాపా రులుఅంటున్నారు. కొందరు క్యాబ్ లు నడుపు కుంటున్నారు. ఇంకొందరు డెలివరీ బాయ్స్ గా, చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. తక్కువ డిమాండ్, పెద్దగా లాభాలు లేకపోతుండటంతో చాలా మంది ఈ పనిని వదిలేసి వేరే పనులు చూ సుకుంటున్నారు' అని ధూల్ పేట్ కి చెందిన విమల బాయ్ చెబుతోంది. మాంజాను తయారు చేసే కుటుంబాల సంఖ్య మునపటిలా లేదన్నది మరి కొందరి మాట. వ్యాపారంలో నష్టాలు, తిరిగి పుం జుకుంటుందన్న నమ్మకం లేకపోవడంతో చాలా మంది వేరే పనులు చేసుకుంటున్నారని మాంజా తయారీదారుడు మన్సూర్ ఖాన్ అలియాస్ ఖాన్సిట్ అంటున్నాడు. ఆయన కుటుంబం నిజాం కాలం నుంచిటాంగూస్మంజా తయారు చేస్తోంది.

## అంత టైమ్ ఎక్కడిది?

గాలి పటాలతో ఆడే పిల్లలు బాగా తగ్గిపోయారు. పొద్దున నుంచి సాయంత్రం దాకా స్కూళ్లలోనే గడుపుతున్నరు. ఏదో పండగ సెలవుల్లో తప్ప పతంగులతో ఆడుకునే టైమ్ వాళ్లకెక్కడిది! అందుకే ఈ టైమ్లోనే అమ్మకాలు పెంచుకోవాలని మేం చూస్తాం. రేట్లు ఎక్కువగా ఉంటున్నాయనికొనేవాళ్ల సంఖ్య కూడా తగ్గింది. కానీ, పతంగుల పండుగమన సంప్రదాయం. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఊహ తెలిసినప్పటి నుంచి ప్రతి సంక్రాంతి సీజన్లో గాలి పటాలు ఎగరేస్తున్నా. అందులో ఓ ఆనందం ఉంటుంది. కానీ, ఇప్పటి తరానికి అది అర్థం కావట్లేదు. ఎంత సేపు టీవీలు, సెల్ ఫోన్, వీడియో గేమ్స్ తోగడిపేస్తున్నారు. నేను మాత్రం ఈసారి కూడా హ్యాపీగా ఎగరేస్తా.అది కూడాసేఫ్ గా..

# అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాం: మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

**హైదరాబాద్ పెన్ పవర్:**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరెస్సెస్ విచార్ పరివార్ అందించిన సహకారంతో తాము నకిలీ కథనాలను అంతం చేయగలిగామని, అందుకే లోక్ సభ ఎన్నికల ఫలితాలకు భిన్నంగా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను సాధించామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. అరాచక శక్తులకు వ్యతిరేకంగా జాతీయ శక్తులన్నీ ఏకతాటిపై పని చేయాల్సిన అవసరం ఉందని తాము ఆరెస్సెస్ను కోరడంతోనే సహకరించిందన్నారు.

తప్పుడు కథనాలతో అధికారంలోకి వస్తామని మహావికాస్ అఘాడి మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వ్యవహరించిందన్నారు. లోక్ సభ ఎన్నికల సమయంలో తాము కూడా అతివిశ్వాసంతోనే ఉన్నామని, అదే సమయంలో రాజ్యాంగాన్ని మార్చేస్తారని ప్రతిపక్షాలు తమపై అసత్య ప్రచారం చేశాయని వెల్లడించారు. దురదృష్టవశాత్తూ ఈ ప్రభావం పడి లోక్ సభ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదన్నారు.

శరద్ పవార్ మిమ్మల్ని ప్రశంసించారని మీడియా ప్రతినిధి వ్యాఖ్యానించగా, ఫడ్నవీస్ స్పందిస్తూ... పవార్ సాహెబ్ చాలా స్మార్ట్ అని, అయితే కొన్నిసార్లు మన పోటీదారులను ప్రశంసించే పరిస్థితులు కూడా ఉంటాయన్నారు. అందుకే ఆయన అలా చేసినట్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. 2019-2024 మధ్య రాజకీయాలను చూశాక... రాజకీయాల్లో అలా ఎన్నటికీ జరగదని భావించకూడదని తనకు అర్థమైందని, అక్కడి వారు ఇక్కడకు రావొచ్చు.. ఇక్కడి వారు అక్కడకు వెళ్లవచ్చని వ్యాఖ్యానించారు.

